నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామక్రిష్ణ  సంపుటి: 11  సంచిక: 458  శుక్రవారం, ఆగస్టు 30, 2024  పేజీలు - 4  వెల : 3/-




## అభివృద్ధి పథంలో తెలంగాణ




- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఘన స్వాగతం..
- ఆలయంలో ప్రత్యేక పూజలు
- గవర్నర్ సమావేశంలో పాల్గొన్న అవార్డు గ్రహీతలు

## వచ్చే నెల 19న 'మిలాద్-ఉన్ నబి' ప్రదర్శన

- మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 16న మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించాలని మిలాద్ కమిటీ ఇదివరకే నిర్ణయించింది.
- 17న గణేష్ నిమజ్జనం ఉన్న విషయంపై కమిటీ ప్రతినిధులతో చర్చించారు.
- వచ్చే ఏడాది 1500వ జన్మదినం కనుక ఏడాది పాటు ఉత్సవాల నిర్వహణకు అనుమతి



హైదరాబాద్, రాష్ట్రంలో వచ్చే నెల 16న జరగాల్సిన మిలాద్-ఉన్-నబి ప్రదర్శనలను 19వ తేదీన నిర్వహించుకునేందుకు గానూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి పట్ల మిలాద్ కమిటీ ప్రతినిధులు అంగీకరించారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 16న మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించాలని మిలాద్ కమిటీ ఇదివరకే నిర్ణయించింది. ఆ మరుసటి రోజు 17 గణేష్ నిమజ్జనోత్సవాలు ఉన్న నేపథ్యంలో మిలాద్ ఉన్ నబి ఏర్పాట్లపై రాష్ట్ర గురువారం రాత్రి సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబరు ఏడు నుంచి గణేష్ నవరాత్రోత్సవాలు, 17న గణేష్ నిమజ్జనం ఉన్న విషయంపై కమిటీ ప్రతినిధులతో చర్చించారు. మతపరమైన విభేదాలు తలెత్తకుండా చూసేందుకు, ఏ వర్గానికి కూడా ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు తేదీలో మార్పు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

## రేవంత్ వ్యాఖ్యలు సరి కావు!

- కవిత బెయిల్‌పై ముఖ్యమంత్రి కామెంట్ల మీద సుప్రీంకోర్టు సీరియస్
- సీఎం స్థాయి వ్యక్తి చేయాల్సిన వ్యాఖ్యలా?
- నేతలను సంప్రదించి తీర్పులిస్తున్నామా?
- రాజ్యాంగ పదవిలో ఉన్నారని గుర్తెరగండి
- సంస్థల పట్ల పరస్పర గౌరవం ఉండాలి
- రాజకీయాల్లోకి మమ్మల్నెందుకు లాగుతారు?
- ముఖ్యమంత్రి వైఖరి ఇలానే ఉంటే..
- ఓటుకు నోటు కేసుపై వేరే రాష్ట్రంలో విచారణ
- ప్రభుత్వ న్యాయవాదికి సుప్రీంకోర్టు హెచ్చరిక
- తొలుత కేసు బదిలీకి న్యాయమూర్తులు విముఖం
- సీఎం వ్యాఖ్యలతో నిర్ణయం 2కు వాయిదా

న్యూఢిల్లీ, : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీ మద్యం కేసులో కవితకు బెయిల్ ఇవ్వడంపై బుధవారం నాడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది

## 30న ఎస్ జీ ఎఫ్ క్రీడోత్సవాలు.



దౌల్తాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దౌల్తాబాద్ మరియు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల లింగగారాజ్ పల్లి నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటలు నేడు అనగా 30 ఆగస్టు 2024 మరియు 31 ఆగస్టు 2024 రెండు రోజులపాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటలు కోకో.వాలీబాల్.కబడ్డీ.నిర్వహించబడతాయి ఈ పోటీలలో అండర్ 17 మరియు అండర్ 14 బాలబాలికలందరూ పాల్గొంటారని మండలంలో ఉన్నటువంటి ఉన్నత పాఠశాలల విద్యార్థులు అందరూ పాల్గొనేలా చూడాలని మండల విద్యాధికారి బండి నరసమ్మ తెలిపారు.

## భాషా ప్రాచీనతను కాపాడుకోవాలి!

- భాషా ప్రాచీనతను పరిరక్షించుకోవటంతో పాటు భాష మనుగడను కాపాడుకోవటం అత్యంత ఆవశ్యకం
- భారతదేశంలో నాలుగో అతిపెద్ద భాషగా మన్ననలు అందుకుంటున్న తెలుగు
- పాత తెలుగు పదాలను కాపాడుకోవటంతో పాటు పరిస్థితులకు అనుగుణంగా నూతన తెలుగు పదాల సృష్టి జరగాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.



## పాస్‌పోర్ట్ పోర్టల్ 4 రోజులు బంద్

### సాంకేతిక నిర్వహణే కారణం

### సోమవారం ఉదయం 6 గంటల తర్వాత అందుబాటులోకి..




హైదరాబాద్, ఆగస్టు 29 : సాంకేతిక నిర్వహణ కారణంగా పాస్‌పోర్ట్ పోర్టల్ నాలుగు రోజులు పని చేయదని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం తెలిపింది. గురువారం (ఆగస్టు 29) రాత్రి 8 గంటల నుంచి సోమవారం (సెప్టెంబరు 2) ఉదయం 6 గంటల వరకు అన్ని రకాల సేవలు నిలిచిపోతాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 30న అన్ని రకాల పాస్‌పోర్టు కార్యాలయాల్లోని అపాయింట్‌మెంట్లు రద్దవుతాయని తెలిపింది. అయితే ఈ అపాయింట్‌మెంట్లు రీషెడ్యూల్ అవుతాయని, తదుపరి ఏయే తేదీల్లో రావాలో దరఖాస్తుదారులకు ఎస్‌ఎంఎస్ రూపంలో సమాచారం అందుతుందని పేర్కొంది. ఏవైనా సందేహాలుంటే ట.జిడఛ్భీట్ఛ్చఛ్భీఃర్ఝ్ఖ.జౌ౧.జ్నీ? మెయిల్ ద్వారా తమను సంప్రదించవచ్చని గురువారం ఓ ప్రకటనలో తెలిపింది.

## చెక్‌డ్యాంలపై పట్టింపేదీ?

- షెటర్ లేకపోవడంతో వృథాగా పోతున్న నీరు
- కూలుతున్న సైడ్‌వాల్స్, పనిచేయని షెటర్లు
- వృథాగా పోతున్న వరదనీరు
- అధ్వానంగా గోనూరు జుంటివాగు చెక్‌డ్యాం
- కూలిన సైడ్‌వాల్
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు
- మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న రైతులు




**భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన చెక్‌డ్యాంలపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. దీంతో ఎక్కడికక్కడ శిథిలమైపోతున్నాయి. నీటిని నిలిపే షెటర్లు పనిచేయక పోవడంతో ఇటీవల కురుస్తున్న వర్షపు నీరు నిలువకుండా వృథాగా వెళ్లిపోతోంది. అలాగే సైడ్‌వాల్స్‌కు మరమ్మతులు చేయకపోవడంతో కూలిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.**

తాండూరు రూరల్, ఆగస్టు 29 : భూగర్భ జలాలు పెంపొందించడంతో పాటు, వర్షం నీటిని ఒడిసి పట్టేందుకు ప్రభుత్వం చెక్ డ్యాంలు నిర్మిస్తున్నా, వాటిపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. తాండూరు మండల పరిధిలోని గోనూరు శివారులోని జుంటివాగు చెక్ డ్యాం నుంచి సాగునీరు వృథాగా పోతోంది. ఇటీవల కురిసిన వానలకు వర్షపు నీరు చెక్‌డ్యాంలో నిల్వ లేకుండా వృథాగా పోతోంది. చెక్‌డ్యాం తూముకు షెటర్ లేకపోవడంతో నీరంతా కిందికి పోతోంది. మరోపక్క చెక్ డ్యాం గోడ శి?థిలావస్థకు చేరడంతో అది కూడా కూలిపోయింది. దీంతో ఆ ప్రాంతంలో నీరు నిలిచే అవకాశం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ కింద ఈ చెక్‌డ్యాం నిర్మాణానికి రూ.40లక్షల మంజూరు చేసింది. అయితే అప్పట్లో ఇరిగేషన్ అధికారులు నామమాత్రంగా పనులు చేసి బిల్లులు తీసుకున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పనుల్లో నాణ్యత లేకపోవడంతో చెక్‌డ్యాం సైడ్‌వాల్ పూర్తిగా కూలిపోతుంది. ఇప్పటికైనా కలెక్టర్‌తో పాటు జిల్లా నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు స్పందించి చెక్‌డ్యాం మరమ్మతుకు నిధులు కేటాయించి త్వరగా పనులు పూర్తి చేయాలని కోరుకుంటున్నారు. గోనూరు శివారులోని జుంటివాగు చెక్‌డ్యాం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో కురిసిన వర్షం నీరంతా వృథాగా పోతోంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెక్‌డ్యాం సైడ్‌వాల్ మరింత కూలిపోయింది. పూర్తిగా కూలితే వరదనీటితో పంటలు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. చెక్‌డ్యాంల మరమ్మతులు చేసేందుకు నిధులు మంజూరు చేయాలి.

# తారా కళాశాలలో జిల్లాస్థాయి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సహకారంతో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు జిల్లా స్థాయి రెడ్ రిబ్బన క్లబ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎన్ ఎన్ రత్న ప్రసాద్ తెలిపినారు.జిల్లాస్థాయిలో డిగ్రీ విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించుటకు జిల్లా రెడ్ రిబ్బన్ క్లబ్ కార్యక్రమాన్ని కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల సహకారముతో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ సెల్ నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రభుత్వ కళాశాల జైరాబాద్, ఆచార్య డిగ్రీ కళాశాల జైరాబాద్ తో పాటు సదాశివపేట, పటాన్చెరువు డిగ్రీ కళాశాల విద్యార్థులు స్థానికంగా ఉన్నటువంటి డిగ్రీ మహిళా కళాశాల, తారా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు 200 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డేనియల్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అయితే ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని, నివారణ మాత్రమే మార్గమని తెలిపినారు. ఎయిడ్స్ వ్యాధి అసంఘీక లైంగిక కార్యకలాపాల ద్వారా, కలుషిత రక్తాన్ని వాడటం ద్వారా, తల్లి నుండి బిడ్డకు వస్తుందని ఇది అంటువ్యాధి కాదని కావున యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపినారు. తెలంగాణలో ఎయిడ్స్ వ్యాధి అధికంగా ఉన్న రోగుల్లో సంగారెడ్డి జిల్లా ఒకటని ఈ మహమ్మారి ఎక్కువగా 18 నుండి 28 సంవత్సరాలలోపు యువతలో వ్యాపించి ఉందని ఈ విషయములో యువత జాగ్రత్తగా ఉండాలని తెలిపినారు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత యువతదని రెడ్ రిబ్బన్ క్లబ్ కార్యక్రమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వము ఎయిడ్స్ నియంత్రణకు కృషి చేయడం చాలా అభినందనీయమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో %xూాజ% కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిక, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎన్ఎన్ అధికారులు డాక్టర్ సదయ్యకుమార్ డాక్టర్ జోష్ణవివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ అధికారులు కరుణ కుమారి డాక్టర్ వెంకటేశం డాక్టర్ ప్రభావతి ఎస్. రాములు, ఎండి ముజఫర్ అలీ, కే. నందు గౌడ్ ఏ. నికిత హెూప్స్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భవాని జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా కందిలోని బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదించిన 12 స్మార్ట్ సిటీలో జైరాబాద్ స్థానం కల్పించడం సంతోషకరమన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఈ ప్రాంత అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆమె తెలిపారు. 12 స్మార్ట్ సిటీలలో తెలంగాణ రాష్ట్రంలో జహీరాబాద్ స్మార్ట్ సిటీ కేటాయించడం గర్వకారణం అని ఆమె తెలిపారు. జహీరాబాద్ ప్రాంతం గతంలో చూసినట్లయితే ప్రాంతంగా ఉండేది కాబట్టి ప్రస్తుతం బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉన్నందున పరిశ్రమలు రావడం మూలంగా జహీరాబాద్ ను స్మార్ట్ సిటీగా ఆమోదించడం అభినందనీయమని ఆమె సమావేశంలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని జహీరాబాద్ స్మార్ట్ సిటీకి కేటాయింపు ఊహించని మల్పని ఆమె సంగారెడ్డి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వల్ల సంగారెడ్డి జిల్లాకు ఉద్యోగాలు గాని పరిశ్రమలు గాని ఎక్కువ వస్తున్నాయని అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి. అనంతరావు, కులకర్ణి పాల్గొన్నారు.

# క్రీడలో విద్యార్థులను ప్రోత్సహించాలి

**-బి.ఆర్. యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి**



వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో:సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ద్యాన్‌చంద్‌యంతి పురస్కరించుకొని ఈరోజు క్రీడా దినోత్సవం సందర్భంగా రెండో వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి శ్రీ గోనపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి గార్లు విద్యార్థినే విద్యార్థులకు పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించి పోటీల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి మెడల్స్ అందజేసిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోనెపల్లి సంజీవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను యువతను క్రీడల్లో ప్రోత్సహించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన అధ్యాపకులు శ్రీనివాస్ , పాఠశాల ఎస్ఎంసి చైర్మన్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం..



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:గిడుగు రామమూర్తి పంతులు గారి జయంతిని పురస్కరించుకొని గురువారం కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించినట్టు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సంపూర్ణ మానసిక వికాసం కేవలం మాతృభాష వల్లనే జరుగుతుందని తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలిపారు. తెలుగు శాఖాధిపతి డాక్టర్ వామనమూర్తి మాట్లాడుతూ వ్యవహారిక భాష అమలుకై గిడుగు రామమూర్తి గారు పడిన తపన వివరించారు. నేటి విద్యార్థులకు బడి పలుకుల భాష కాదని పలుకుబడుల భాష అవసరమని పరిపూర్ణ మానసిక వికాసానికి తెలుగు భాషనే ప్రధానమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మహేంద్రుల గణపతి, డాక్టర్ మల్లేశం, డాక్టర్ రాజా గౌడ్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ శర్మ, డాక్టర్ అరుంధతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల అవార్డు కార్యక్రమం నిర్వహించాలి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి సంగారెడ్డి లోని టీఎస్ యుటిఎఫ్ సంఘాల నాయకులు సెప్టెంబర్ ఐదున ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉపాధ్యాయ, అవార్డు కార్యక్రమం నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లను కోరారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి అవార్డు ఇవ్వాలని, దీని ద్వారా ఉపాధ్యాయుల్లో పోలితత్వం పెరుగుతుందని తెలిపారు. పోటీ తత్వం పెరగడం వల్ల ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి పాటలు అందిస్తూ మంచి క్రమశిక్షణ తెలుపుతూ విద్యార్థులను మెరుగైన సేవల ద్వారా ముందుకు తీసుకెళ్తారని సంఘం నాయకులు తెలిపారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జిల్లా స్థాయి ఉపాధ్యాయులకు అవార్డు కార్యక్రమం తప్పకుండా చేయాలని వారు కోరారు.

# ఉచిత వైద్య సేవలు అభినందనీయం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. పేదల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి అన్నారు. కొండాపూర్ మండలం మల్కాపూర్ లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఐస్ వైద్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. వైద్య పరీక్షలు అనంతరం ఆయుర్వేద హెూమియోపతి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. పెద్ద పెద్ద హాస్పిటల్లో వెళ్లే బదులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం వలన పేదలకు మెరుగైన సేవలు అందుతాయని నిర్మలారెడ్డి తెలిపారు. ఐ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ ప్రజలు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నవేని, ఎంపీ ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల అవార్డు కార్యక్రమం నిర్వహించాలి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి జిల్లాలోని కంది మండలం శివారులో ఉన్నటువంటి కేంద్ర కారాగారం ఉద్యానవనాన్ని తలపించే విధంగా ఉందని తెలిపారు. 2012లో అప్పటి ఖైదీలు మొక్కలు నాటి వాటిని సంరక్షించడంలో అవి ఏపిగా పెరిగి పచ్చదనాన్ని స్వచ్ఛతనాన్ని సంతరించుకున్నాయి. జైలు ప్రాంగణం మొత్తం 45 ఎకరాల్లో విస్తరించి ఉండగా, 13 ఎకరాల్లో భవనాలు నిర్మించి మిగతా స్థలంలో మొక్కలను నాటారు. నిత్యం 20 మంది ఖైదీలు, ఒక సూపర్వైజర్ ఈ యొక్క మొక్కలను పరివేక్షిస్తుంటారు. ప్రతిరోజు నీళ్లు పట్టడం గడ్డి తీసేయడం కలుపు మొక్కలను పీకేయడం వంటి పనులు చేస్తుంటారు జైలు అధికారులు గట్టిగా పట్టించుకుని పచ్చదనం స్వచ్ఛందంగా మార్చినందుకు సంగారెడ్డి ప్రజలు తిలగించడానికి వెళ్తున్నారు. ప్రస్తుతం కేంద్ర కర్మాగారంలో 590 మంది ఖైదులు ఉన్నారని కర్మాగారా సూపరిండెంట్ తెలిపారు.

# ఘనంగా 12జాతీయ క్రీడా దినోత్సవం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో 12వ జాతీయ క్రీడా దినోత్సవం అని ఘనంగా నిర్వహించారు, ముందుగా అర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి క్రీడాజ్యోతి తో అంబేద్కర్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ క్రీడామైదానంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ద్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి దేశానికి ద్యాన్ చంద్ చేసిన సేవలను కొనియాడారు, భారతదేశానికి మూడు ఒలంపిక్ పథకాలను హాకీ గేమ్ ద్వారా సాధించిన మొట్టమొదటి వ్యక్తి అని క్రీడా ప్రపంచంలోనే గొప్ప చిరస్మరణీయుడని సంగారెడ్డి పట్టణంలో ధ్యాన్ చాంద్ విగ్రహానికి పెట్టాలని అదేవిధంగా ధ్యాన్ చంద్ కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను శాలువాతో మేంమోటో తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ, డి ఈ ఓ వెంకటేశ్వర్లు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జగదీష్ జిల్లా యువజన శాఖ అధికారి కాసిం బేగ్ సూపర్డెంట్ జావిద్ అధిక సంఖ్యలో పి ఈటిలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మాజీపేటలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం




వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో:దుబ్బాక మున్సిపాలిటీ ధర్మాజీపేట వార్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మహమ్మద్ సాదత్ అలీ తెలిపారు.. పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు శ్రీమతి వి శైలజ ఫిజికల్ డైరెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్ చంద్ గౌరవ సూచకంగా అతని పుట్టిన రోజైన ఆగష్టు 29 న పాఠశాలలో వివిధ పోటీలు నిర్వహించాము అని తెలిపారు. మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం.డి సాదత్ అలీ గారు మాట్లాడుతూ...క్రీడలు విద్యార్థి జీవితంలో ఆరోగ్యాన్ని ఆరోగ్యవంతమైన శరీరాన్ని తయారు చేయవచ్చు అలాగే క్రీడల వల్ల క్రీడా స్ఫూర్తితో పాటు మానసిక శారీరిక ఆరోగ్యం అనేది పెరుగుతుంది. విద్యార్థుల్లో పోటీతత్వం అనేది జీవితంలో అనేక రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందని తెలపడం జరిగింది క్రీడలు విద్యార్థుల యొక్క పఠన శక్తితో పాటు మానసిక ఉల్లాసాన్ని విద్యార్థులో పెంచవచ్చని తెలిపారు అందరి విద్యార్థులు జాతీయ క్రీడా దినోత్సవంలో ధ్యాన్చందర్ జీవితచరిత్ర ఆదర్శంగా తీసుకొని వివిధ క్రీడల్లో జాతీయ రాష్ట్రస్థాయిలో పాల్గొని తన నైపుణ్యాలని మెరుగుపరచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, పాటలు, ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. మరియు ధ్యాన్ చంద్ గారి చిత్ర పటానికి పూల మాలలతో సత్కరించడం జరిగింది. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం.. కె వెంకట కృష్ణమాచారి, డి కృష్ణమూర్తి ఆర్ శ్రీనివాస్ రెడ్డి కే శ్రీకాంత్ బి నరేష్ ఆర్ పద్మావతి ఎం అశోక్, బి రాజేందర్, రేణుక మరియు సిఆర్పి టి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ రెసిడెన్షియల్ లో జాతీయ 12వ క్రీడా దినోత్సవాలు

**-ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్..**
**-బుచ్చనాయక్...**



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ పరిధిలోని టోల్గేట్ వద్దనున్న తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ ప్రాంగణంలో వివిధ పాఠశాలలకు చెందిన బాలబాలికలకు ఎస్ జి ఎఫ్. మండల స్థాయి క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రాధ కిషన్ క్రీడలను ప్రారంభించారు. జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ద్వారా క్రీడలను నిర్వహించడం జరిగింది. అనంతరం అధికారులు ఉపాధ్యాయులు సభా వేదిక పైన ఏర్పాటుచేసిన భారతదేశ క్రీడాకారుడైన ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి కీర్తించారు. ఈ వేదిక ద్వారా మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడాకారుడుగా ప్రపంచ ఒలంపిక్స్ లో భారత దేశపు తరపున హాకీని ఆడి అత్యున్నత స్థానంలో నిలబెట్టి గోల్డ్ మెడల్ సాధించిన ఘనత మేజర్ ధ్యాన్ చంద్ కు దక్కుతుందని వారు కొనియాడారు, వాలీబాల్ క్రీడను జిల్లా విద్యా అధికారులు ఆడి అలరించారు, అనంతరం వాలీబాల్ కోర్టులో రెండు పాఠశాలల టీంల క్రీడాకారులు తలపడ్డారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధ కిషన్, ప్రాజెక్టు మేనేజర్ జిఎంఆర్ హైవే జె. వెంకట రమణ, ఎంఈఓ కె. బుచ్చనాయక్, రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ మురళి, పాఠశాల క్రీడా సమాఖ్య, మెదక్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగాల రమేష్, లక్ష్మణ్ రావు, మేనేజర్ జిఎంఆర్ హైవే కె. శ్రీనివాస్, ప్రోగ్రాం ఎగ్సిక్యూటివ్, జిఎంఆర్. వరలక్ష్మి ఫౌండేషన్, సత్యం, ప్రధానోపాధ్యాయులు, జి.ప.ఉ.పా. ఇస్లాంపూర్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్వేత, సరోజినీ, బాలేశ్వర్, శైలెందర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవనాన్ని తలపించేలా కేంద్రకారాగారం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి జిల్లాలోని కంది మండలం శివారులో ఉన్నటువంటి కేంద్ర కారాగారం ఉద్యానవనాన్ని తలపించే విధంగా ఉందని తెలిపారు. 2012లో అప్పటి ఖైదీలు మొక్కలు నాటి వాటిని సంరక్షించడంలో అవి ఏపిగా పెరిగి పచ్చదనాన్ని స్వచ్ఛతనాన్ని సంతరించుకున్నాయి. జైలు ప్రాంగణం మొత్తం 45 ఎకరాల్లో విస్తరించి ఉండగా, 13 ఎకరాల్లో భవనాలు నిర్మించి మిగతా స్థలంలో మొక్కలను నాటారు. నిత్యం 20 మంది ఖైదీలు, ఒక సూపర్వైజర్ ఈ యొక్క మొక్కలను పరివేక్షిస్తుంటారు. ప్రతిరోజు నీళ్లు పట్టడం గడ్డి తీసేయడం కలుపు మొక్కలను పీకేయడం వంటి పనులు చేస్తుంటారు జైలు అధికారులు గట్టిగా పట్టించుకుని పచ్చదనం స్వచ్ఛందంగా మార్చినందుకు సంగారెడ్డి ప్రజలు తిలగించడానికి వెళ్తున్నారు. ప్రస్తుతం కేంద్ర కర్మాగారంలో 590 మంది ఖైదులు ఉన్నారని కర్మాగారా సూపరిండెంట్ తెలిపారు.



# ఒకే బూతులు కుటుంబ సభ్యులకు ఓటు హక్కు ఉండేలా చూడాలి....



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన(ఓటరు మెర్జింగ్) ప్రక్రియను నూరు శాతం పూర్తి చేస్తామని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పార్థసారథి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఓటరు మెర్జింగ్, ఓటరు జాభితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అబ్యంతరాలు, పిర్యాదులు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో 20 మండలాల పరిధిలో 493 గ్రామ పంచాయతిల పరిధిలో 4232 వార్డులున్నట్లు తెలిపారు. వచ్చే నెల 6వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉన్నదని, అందువల్ల గ్రామ పంచాయతీ వార్డులు వారిగా కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా ఓటరు జాభితా మెర్జింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. టి.ఈ. పోల్ సాఫ్ట్ వేర్ నందు ఓటరు జాభితా మెర్జింగ్ జరుగుతున్నదని, జిల్లాలో ఇప్పటి వరకు 50 శాతం వరకు ఓటరు జాభితా మెర్జింగ్ పూర్తి చేశామని, మిగిలిన 50 శాతం రానున్న రెండు రోజుల్లోపూర్తి చేస్తామని అన్నారు. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నామని, ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. 9వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లాలో సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సెప్టెంబర్ 21 వ తేదీన వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కోసం సమీక్ష సమావేశం...

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి: జిల్లాలో వానాకాలం 2024-25 ధాన్యం కొనుగోలు కోసం ముందస్తు ప్రణాళిక కోసం ధాన్యం కొనుగోలు కమిటీ తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.గురువారం మెదక్ ఐ డి ఓ సి కార్యాలయంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ చాంబర్లో జిల్లాలో వానాకాలం 2024- 25 దాన్యం కొనుగోలు కోసం ముందస్తు ప్రణాళికలు ధాన్యం కొనుగోలు కమిటీతో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ట ప్రణాళిక నడుమ జిల్లాలో వానాకాలం 2024-25 కొనుగోలు ప్రక్రియను జరిపేందుకు కొనుగోలు కమిటీతో సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారుజిల్లాలో 1,01,966 హెక్టార్లలో వరి ధాన్యం సాగు అయ్యిందని ఈ వానాకాలం సీజన్లో 6,11,795 టన్నుల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉందని, అన్నారు. ఇందులో 2,67,203 టన్నుల సన్న ధాన్యం మరియు 3,44,592 టన్నుల దొడ్డు ధాన్యం వచ్చే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ద్వారా అంచనా వేశామని చెప్పారు. ఇందులో రైతుల సొంత అవసరాలు, విత్తనాల కోసం మరియు ఇతర ట్రేడర్ల కొనుగోలు పోను దాదాపు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉంటుందని, దీనికి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.వచ్చే సీజన్ కి ఒక కోటి గోనె సంచులు అవసరం అవుతాయని ఇప్పటికీ 50 లక్షల గోనె సంచులు అందుభాటులో ఉన్నాయని జిల్లా మేనేజర్ సివిల్ సప్లయిస్ కమిటీ దృస్టికి తీసుకువచ్చినట్లు వివరించారు మరియు మిగితా గోనె సంచుల కోసం ఇండెంట్ పెడతామని తెలిపారు. జిల్లాలో 400 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అందుకు అవసరం అగు కొనుగోలు కేంద్రాల సామాగ్రిని సమకూర్చాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సమవేశం లో జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్, జిల్లా సహకార అధికారి కరుణా, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్ రెడ్డి, జిల్లా మేనేజర్ పౌర సరఫరాలు హరికృష్ణ మరియు మార్కెటింగ్ అధికారి నాగరాజు పాల్గొన్నారు.



# విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం



పటాన్చెరు, వాస్తవ తెలంగాణ:సంగారెడ్డి జిల్లా పటాన్చెరులోని మైత్రి మైదానంలో బుధవారం ఏర్పాటు చేసిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడోత్సవాలను లాంఛనంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడలు మానసికొల్లాసం, ఆరోగ్యం, ఆనందంతో పాటు భవిష్యత్తులో మంచి కెరియర్ అవకాశాలను కూడా ఇస్తుందని అన్నారు.

# చెరువు చుట్టూ బ్యారికేట్లు పెట్టండి: మేయర్ విజయలక్ష్మి



పటాన్చెరు, వాస్తవ తెలంగాణ:సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పట్టణంలోని రాయసముద్రం చెరువును మేయర్ విజయలక్ష్మి గురువారం పరిశీలించారు. రానున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చెరువులో ఉన్న గుర్రపు డెక్క తొలగించాలన్నారు. చెరువు చుట్టూ బ్యారికేడ్లు పెట్టాలని, విద్యుత్ దీపాల అలంకరణ ఎక్కువగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కాలనీవాసులతో ఆమె కాసేపు ముచ్చటించారు.

# రూ.3.15 లక్షల విలువైన ఆల్ఫాజోలం, గంజాయి కాల్చివేత



పటాన్చెరు, వాస్తవ తెలంగాణ:పటాన్ చెరు మండలం పాశం మైలారం పరిధిలోని మెడికేర్ పరిశ్రమలు జిల్లా డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ ఆధ్వర్యంలో 3.75 కోట్ల విలువైన ఆల్ఫాజోలం, గంజాయిని గురువారం దహనం చేశారు. ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణను పాటిస్తూ దహనం చేసినట్లు ఎస్పి రూపేష్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవరావు, డీఎస్పీలు రవీందర్ రెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి



పటాన్ చేరు,వాస్తవ తెలంగాణ:మోడల్ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలని ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ డిమాండ్ చేశారు. రామచంద్రపురం లోని మోడల్ స్కూల్ లో సంఘ సభ్యత్వ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రకాష్ పాల్గొన్నారు.



# జిల్లాలో క్రీడలకు ప్రత్యేక సంస్కృతిని అభివృద్ధి చేయాలి...




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి ఎంతో తోడ్పడునందిస్తాయి, టీజీవోస్, ట్రేసా ఆధ్వర్యంలో వివిధ శాఖల ఉద్యోగులకు జిల్లాలో ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలి.హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహణవివిధ క్రీడలలో పాల్గొని ప్రతిభ చూపించిబహుమతులు గెలుచుకున్న ఉద్యోగులు అభినందనలు అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు జిల్లాలో క్రీడలకు ప్రత్యేక సంస్కృతిని అభివృద్ధి చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపా రూగురువారం స్థానిక మెదక్ స్టేడియం నందు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల ఉద్యోగులకు , చేపట్టిన వివిధ క్రీడా పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకుబహుమతుల ప్రధాన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యానచంద్ జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. . క్రీడలు విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం దృఢంగా ఉండేందుకు సహకరిస్తాయని, అలాగే క్రీడలు రోజువారీ జీవితంలో భాగంగాఉండాలన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తితో యువత హాకీ వంటి క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు. టీఎన్జీవోస్, టీజీవోస్, ట్రేసా ఆధ్వర్యంలో వివిధ శాఖల ఉద్యోగులకు జిల్లాలో ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహించే విధంగాచర్యలు సమన్వయంగా వ్యవహరించాలని చెప్పారు. ఒలింపిక్స్ లో 4 సార్లు స్వర్ణ పతకాలు గెలిచిన ధ్యాన్ చంద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో ప్రతిభ కనబర్చాలన్నారు. అంతేకాకుండా క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ప్రొఫెషనల్ ప్లేయర్స్ గా ఎదిగి, ఒలింపిక్స్ కు దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి వై. దామోదర్ రెడ్డి, టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ నరేందర్, జిల్లా రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్ గౌడ్ సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు



# తక్షణమే విష జ్వరాల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి.



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:రాష్ట్రంలో విషజ్వరాలను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి:మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మెదక్,ఆగస్టు29(ప్రజా లక్ష్యం):తెలంగాణా రాష్ట్రంలోని ప్రజలు విషజ్వరాలు,మలేరియా,డెంగ్యూ వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం రోజు మెదక్ మాజీ ఎమ్మెల్యే పి.శశిధర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాసినట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో విష జ్వరాలు పెరుగుతూ కుటుంబాలకు కుటుంబాలే మంచాన పడుతున్నాయని,ఈ విషయం ఈప్రభుత్వానికి తెలుస్తుందా లేదా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ముఖ్యంగా అదిలాబాదు, మంచిర్యాల,కొత్తగూడెం, ములుగు,ఆసిఫాబాద్,నిర్మల్, భూపాలపల్లి,వంటి జిల్లాలో పరిస్థితి తీవ్రంగా ఉన్నందున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నానని తెలిపారు.అదేవిధంగా ప్రతి ఏటా తాత్కాలికంగా ఉపశమన చర్యలే తప్ప శాశ్వత పరిష్కార మార్గాలు చూపెట్టలేదని,ప్రభుత్వ గణాంకాల కంటే ఎక్కువ జ్వరాలతో బాధపడుతూ డెంగీ తో అక్కడక్కడ చనిపోతున్న విషయం చాలా ముఖ్యంగా పరిగణించాల్సి వస్తుందన్నారు. ప్లేట్ లెట్సలా లెక్కింపు పరికరాలు లేక చాలామంది రోగులు ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయించి దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈతరుణంలో అన్ని గ్రామాల్లో గిరిజన తండాల్లో,హరిజన తండాల్లో తక్షణమే మొబైల్ టీంల ద్వారా వైద్య క్యాంపులను ఏర్పాటు చేసి సహాయం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రినిని ఈ బహిరంగ లేఖ ద్వారా తెలియజేస్తున్నానని చెప్పారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు జిల్లా సెంటర్లో ప్లేట్ లెట్స్ ల లెక్కింపు మిషన్లు ఇతర వైద్య పరికరాలు తక్షణమే అందించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని వెల్లడించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్, డాక్టర్ రేవతి రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ, చికెన్ గున్యా పట్ల అప్రమత్తంగా ఉండి జ్వరం ఉన్నట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావాలన్నారు. వర్షాకాలంలో ఇంటి పరిసర ప్రాంతాలలో మురికి గుంటలు ఉన్నట్లయితే దోమలు పెరిగి డెంగ్యూ చికెన్ గున్యా బారిన పడుతారని అన్నారు. ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి గుంటలు లేకుండా చూసుకోవాలన్నారు. కాచి చల్లార్చి వొడపోసిన నీటిని మాత్రమే త్రాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలు భుజించాలని, దీనివలన కొంతవరకు వ్యాధులను అరికట్టవచ్చు అన్నారు. సీఐ హబీబుల్లాఖాన్ మాట్లాడుతూ రాబోయే గణేష్ ఉత్సవాలలో ఎటువంటి అనుచిత సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేందర్, ఎస్సై సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

